

# ప్రమోదంలో ప్రమాదం

-డుంగ్రోత్ రాజ్

నవరసాల్లో శృంగారానిది మొదటి స్థానం! ఈ చరాచర సృష్టి అంతా శృంగార రసాధిదేవత వరప్రసాదం. మన దైనందిన జీవితంతో విడదీయ లేని బంధంగల శృంగార రసాన్ని ఆ గౌరవంతోనే చూడాలిగానీ మలినం ఆపాదించ కూడదు. అలసి సొలసి ఇల్లు చేరిన పతితలకో పన్నీటి జల్లు!

## అడల్ట్స్ ఓన్లీ!



రాంప్రసాద్‌కు మేఘాలయ రాష్ట్రంలోని చిరపుంజికి ట్రాన్స్‌ఫరయ్యింది.

పెట్టే బేడా, తట్టా బుట్టా సర్ది 'హైదరాబాద్ టు మేఘాలయ' లారీ సర్వీసులో షిల్లాంగ్‌లోని ఓ ఫారెస్టు ఆఫీసు పేర్న అక్కడికి పంపించి తను మాత్రం రైల్లో ప్రయాణమయ్యాడు.

రెండురోజుల తరువాత షిల్లాంగ్ చేరుకున్నాడు. అక్కడ్నుండి తను వెళ్లవలసిన చోటుకి సామాన్లని పైవిధంగానే లారీ సర్వీసులో చిరపుంజికి పంపించి సూట్‌కేసుతో అతి కొద్ది సరంజామాతో అతడు బస్సులో బయలుదేరాడు. ఆరుగంటల ప్రయాణం. ఆ తరువాత అతడు చేరుకోవాల్సిన అడ్రస్‌కు చేరుకున్నాడు. కానీ అప్పటికి ఇంకా అతడు లగేజ్ పంపిన లారీ ఆ ఊరు చేరలేదు.

రాంప్రసాద్ ఫారెస్టు ఆఫీసరు. కొంతకాలం ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళంలో ఆఫీసర్‌గా చేసాక రెండునెలలకే చిరపుంజి ట్రాన్స్‌ఫరయింది. అప్పటివరకూ అతడు తన తల్లిదండ్రులను వదిలి ఎప్పుడూ ఉండలేదు. పెళ్లి కాకుండా రాంప్రసాద్ అంతదూరం వెళ్లడం ఎవరికీ ఇష్టం లేకపోయినా తప్పిందికాదు. అతడు చిరపుంజిలో దిగేసరికి సాయంత్రం ఐదుగంటలు అయింది. సూర్యుడు పడమటింటిలో ఒదిగిపోయాడో, అసలు ఉదయించనే లేదో తెలీదుగానీ వాతావరణం ప్రశాంతంగా, చల్లగా వుంది ఏ క్షణాన్నయినా వర్షం కురవడానికి సిద్ధంగా వున్నట్టు.

ఆ వాతావరణాన్ని చూడగానే ప్రయాణ బడలిక ఒక్కసారిగా మటుమాయం అయింది. అతడు సూట్‌కేసుతో ఫారెస్టు ఆఫీసు గెస్ట్‌హౌస్ అడ్రస్ చూసుకుంటూ వెళ్లాడు. అది బస్‌స్టాండ్‌కు దగ్గర్లోనే వుంది. గెస్టుహౌస్ వెళ్లగానే అక్కడ ఓ వాచ్‌మెన్ ఓ మూల కుర్చీలో కూర్చుని కునికిపాట్లు పడుతూ కనిపించాడు. రాంప్రసాద్ అతడి దగ్గరకు వెళ్లి అతడ్ని లేపి విషయం చెప్పాడు. వాచ్‌మెన్ వినయంగా రాంప్రసాద్‌కు నమస్కారం చేసి గెస్ట్‌హౌస్ తాళం తీసి మొత్తం చూపించాడు. ఇల్లు చూపిస్తున్నంతసేపూ హిందీలో బొంగురు గొంతుతో ఏదో మాట్లాడుతూనే వున్నాడు. వేరే సమయంలో అయితే రాంప్రసాద్ అతడ్ని తిట్టేవాడు. కానీ అక్కడి వాతావరణం అతడికి కోపాన్ని రానివ్వలేదు. చివరగా రాంప్రసాద్‌కు వాచ్‌మెన్ స్నానాలగది చూపించి హీటర్ ఆన్‌చేసి వేడినీళ్లు పెట్టాడు.

''షిల్లాంగ్ నుంచి కొంత సామాను రావాల్సి ఉంది. రాగానే పంపించే ఏర్పాట్లు చేయి'' అని వచ్చీరానీ హిందీలో చెప్పి అతడ్ని ఇంటికి పంపించివేసాడు. రాంప్రసాద్ గోదావరి జిల్లావాడు. బొత్తిగా హిందీరాదు. కానీ ఏం చేస్తాడు? రాష్ట్రం కాని రాష్ట్రంలో ఊరు కాని ఊర్లో రాకరాక వచ్చిన ఉద్యోగం. దాన్ని వదులుకోలేక నెలరోజుల్లో జరగాల్సిన పెళ్లిని కూడా క్యాన్సిల్ చేసుకుని ఇలా వచ్చాడు. వాచ్‌మెన్ గెస్ట్‌హౌస్‌లోని మిగతా గదులకు తాళాలేసి దగ్గుతూ బయటకెళ్లిపోయాడు. అప్పటికే సన్నని జల్లు మొదలైంది. చిరపుంజిలో ఎప్పుడూ వర్షాలు పడుతుంటాయి.

రాంప్రసాద్ కిటికీలోంచి సన్నగా కురుస్తున్న వర్షాన్ని చూస్తూ ఆనందంతో విజిల్ వేస్తూ తెలుగుపాట హమ్ చేయసాగాడు. స్నానం చేయడానికి సిద్ధమవుతూ

తనతోపాటు తెచ్చుకున్న సూట్‌కేసులో నుండి టవల్‌ను బైటకుతీసి బాత్రూమ్ లోకి వెళ్లాడు.

మేఘాలయలో చలి ఎక్కువగా వుండడంవల్ల అక్కడ విధిగా ప్రతి ఇంటిలోనూ వాటర్ హీటర్ వుంటుంది. అతడు షవర్ తిప్పగానే గోరువెచ్చని నీళ్లు వెచ్చగా అతడి శరీరానికి తగిలాయి. ఆ హాయికి అతడు ఆనందంగా అండర్‌వేర్‌తోసహా బట్టలన్నీ విప్పేసాడు. అరగంటసేపు పాట హమ్‌చేస్తూ స్నానం ముగించాడు. స్నానం అయిపోగానే ఆ గెస్ట్‌హౌస్‌లో తను తప్ప ఎవ్వరూ వుండరనే ధైర్యంతో బట్టల్లేకుండా అలా నగ్నంగానే బయటుకొచ్చాడు. సరిగ్గా అప్పుడే అక్కడో నేపాలీ పిల్ల చేతిలో టిఫిన్ క్యారియర్‌తో నిల్చుని వుంది. ఆమెను చూడగానే రాంప్రసాద్ కెవ్వున అరవబోయి నిభాయించుకుని కంగారు కంగారుగా భుజమ్మీదున్న టవల్‌ను నడుంకు చుట్టుకున్నాడు. ఆ నేపాలీ పిల్ల రాంప్రసాద్‌ను చూసి కిసుక్కున నవ్వింది. దాంతో అతడు ఇబ్బందిగా ఫీలయ్యాడు. ''ఎవరు? ఏమిటి?'' తదితర వివరాలు తడబడ్తూ హిందీలో ఆమెనుండి రాబట్టాడు. ఆమె ఏం మాట్లాడిందో అర్థం కాలేదుగానీ ఆ అమ్మాయి మాటల్నిబట్టి వాచ్‌మెన్ కూతురని మాత్రం అర్థమయింది.

''ఎందుకొచ్చావ్?'' బట్టలు మార్చుకుని హాల్లోకి అడుగుపెడ్తూ అడిగాడు.

''మీరు టిఫిన్ చేయలేదటగా. ఈ రాత్రి వంట వండడానికి ఈ గెస్ట్‌హౌస్‌లో వంట వాళ్లెవ్వరూ లేరని మా నాన్న ఈ క్యారియర్ పంపించాడు. నేనే స్వయంగా ఇందులో వంటకాలన్నీ వండాను'' స్వచ్ఛమైన హిందీలో మాట్లాడుతుంటే చేప కన్నుల్లాంటి ఆ అమ్మాయి కన్నులు రెపరెపా కొట్టుకోవడం, దొండపండులాంటి పెదాలు ఎర్రగా మిసమిస మెరవడం రాంప్రసాద్ దృష్టిపథం నుండి తప్పించుకోలేదు.

ఆ అమ్మాయి అధరాల్ని ఆ అమ్మాయిపట్ల అతడి మోహాన్ని ఆకలి డామినేట్ చేసింది. గబగబా ఆ అమ్మాయి దగ్గరకెళ్లి టిఫిన్ క్యారియర్ అందుకున్నాడు. డైనింగ్ రూంవైపు నడిచి టేబుల్ ముందు కుర్చీలో కూర్చుని క్యారియర్ విప్పాడు.

కొన్ని రొట్టెలు, కొంత కిచిడీ, ఇంకా ఏవో మేఘాలయ స్పెషల్ వంటకాలున్నాయి. ఈలోగా ఆ అమ్మాయి ఓ ప్లేటు కడుక్కుని తీసుకొచ్చి అతడిముందుంచి వడ్డించింది. ఆకలిమీద ఆబగా ఏ ఒక్క వంటకమూ మిగల్చకుండా తినేసాడు. ఎదురుగా ఓ అమ్మాయి వుందన్న విషయం కూడా మర్చిపోయిన అతడు తినడం పూర్తి చేసి వాష్‌బేసిన్లో చెయ్యి కడుక్కుని హాల్లోకి నడుస్తూ ఆ అమ్మాయిని అడిగాడు.

''నీ పేరేమిటి?''

''రూపాలి''

''చాలా బాగుంది నీ పేరు. ఏం చదువుకుంటున్నావు?''

ఆ మాటకు ఆ అమ్మాయి అయోమయంగా ముఖంపెట్టి ''చదువా? అదేదీ నాకు తెలీదే?'' అంది.

మెల్లగా అతడు ఆ అమ్మాయికి సంబంధించిన వివరాలన్నీ రాబట్టాడు. రూపాలి మరీ అందగత్తెం కాదుగానీ చిన్న చిన్న కళ్లు, నవ్వితే పలువరుసంతా క్లియర్‌గా కనబడ్డంతో విశాలమైన నోరు, కళ్లకు భిన్నంగా పెద్ద ముక్కు, రాగిరంగులోకి పాలిపోయివున్న జుత్తు, ఏ అలంకారాలూ లేకుండా వున్న నుదురు, మెడ అందాలను యవ్వన సిరులను అతి కష్టంమీద దాచ ప్రయత్నిస్తూ చిరుగులు పడి స్తనద్వయం కింద నాటు ముడేసి వున్న ఛోళీ, మోకాళ్లకు




పైబడి ట్రాన్స్‌పరెంట్‌గా వున్న పల్చటి పాత సిల్కు స్కర్టు. అదీ కేవలం నామమాత్రంగానే వున్నట్లు లోపలి అందాలన్నీ స్పష్టంగా కన్పిస్తున్నాయి.

''వామ్మో... చీకటి పడుతోంది. నేనిక ఇంటికెళ్తాను'' అంటూ రూపాలి క్యారియర్ పట్టుకుని బయటకు పరుగుతీసింది లేడిపిల్లలా.

ఆమె వెళ్లగానే రాంప్రసాద్ గెస్ట్‌హౌస్ తలుపువేసి బెడ్రూంవైపు నడిచాడు. మంచంమ్మీద నడుం వాలుస్తూ సూట్‌కేసు నుండి తను తెచ్చుకున్న ఓ శృంగార భరిత నవలను తీసుకుని చదవసాగాడు.

కానీ కళ్లూ, మనస్సూ సహకరిస్తేనా?

పుస్తకాన్ని ఓ మూలకు గిరవాటేసాడు.

అసహనంగా మంచంమీద అటూ ఇటూ పొర్లాడు.

ఊహూ... తనకేదో అవుతోంది?

ఏమిటది? ఎవరైనా దరిలేరన్న చింతా? కాదు... మరి యవ్వన కోర్కెలతో వేడెక్కుతున్న వయస్సు చేస్తున్న అల్లరా? కావచ్చు.

అందునా చలి. బయట వర్షం.

భగవంతుడా! ఇంతటి దయనీయ పరిస్థితి ఎవ్వరికీ రావొద్దు అనుకున్నాడు మనస్సులో.

దూరంగా గోడమీద ఓ అమ్మాయి కడవతో చెరువులో నీటిని నింపుతున్నట్లుగా వున్న కేన్వాసు చిత్రం. అచ్చం రూపాలి మాదిరిగా. నీటికోసం వంగుతున్న ఆ అమ్మాయి పైట కాస్త జరిగిందేమో...ఎత్తుగా వున్న వక్ష సంపద బింకంగా కన్పించీ కన్పించకుండా ఊరిస్తోంది. రాంప్రసాద్‌కెందుకో రూపాలిని ఆ భంగిమలో చూడాలనిపించింది. మరుక్షణం తన ఊహ పాపమేమో అనుకున్నాడు. మళ్లీ తన్ను తానే సర్ది చెప్పుకుంటూ 'న్నో...న్నో.. వయసులో వున్న అబ్బాయి ఓ కన్నెపిల్లను మోహించడం తప్పుకాదు. నేరం, పాపం కానేకాదు'

ఇంతలో బయట తలుపు చప్పుడు.

''ఈ సమయంలో ఎవరబ్బా?'' అనుకుంటూ బెడ్‌మీదనుండి లేచి లుంగీ సర్దుకుంటూ వెళ్లి తలుపు తీసాడు.

ఎదురుగా జలకన్యలాగా రూపాలి!

చెరగని అదే చిరునవ్వు ఆమె తడి పెదాలపై. చేతిలో మళ్లీ ఏదో పట్టుకొచ్చింది. రాంప్రసాద్ చేతిని అడ్డు తొలగిస్తూ లోనికొచ్చింది.

## A జోక్స్

### నయం తెలుసు!

''శ్రీనాథ్ నీకంటే నీవు పంపే లెటర్స్ తెచ్చే కుర్రాడే నయం!'' అంది శ్రీదేవి.

''ఎవరికీ తెలియకుండా బాగా తెస్తున్నాడా?''

''లెటర్ తెచ్చినప్పుడల్లా ముద్దు ఇవ్వందే లెటర్ ఇవ్వటం లేదు!''

-సునాద్ (ర్యాలి)

''మా ఆవిడ కొలత జాకెట్ రేపు తెస్తాను. ఆవిడకు జాకెట్లు కుట్టాలయ్యా'' టైలర్‌తో అన్నాడు రవి.

''కొలత జాకెట్ ఎందుకు సార్, ఆవిడ సైజులు నాకు తెలుసు కదా!'' నోరు జారాడు టైలర్.

-తిరుమలరాజా రఘువర్మ (దేవపల్లి)

★★



48వ పేజీ చూడండి

అప్పుడు చూసాడతను వర్షంలో తడిసి ఒంటికి అంటుకుపోయి బహిర్గతమవుతున్న అందాలను.

రాంప్రసాద్ ఆమెనే రెప్ప వేయకుండా తేరిపార చూస్తున్నాడు. రూపాలి నవ్వుతూనే అంది. ''బాగా చలిగా వుందికదా. మీరు దుప్పటి తెచ్చుకున్నారో లేదోనని నాన్న ఈ కంబళి పంపారు'' అంటూ రూపాలి చేతిలో వున్న కంబళిని రాంప్రసాద్‌కిచ్చింది. అలా ఇస్తుంటే అప్రయత్నంగా ఆమె చేతులు తగిలాయో లేక కావాలనే ఆమే అలా తగిలించిందో తెలీదుగానీ అతడి ఒళ్లు ఝల్లుమంది. ఆమె చేతులు నాగుపాములా నున్నితంగా వున్నాయి. రూపాలి అతనికి కంబళి అందించి ''ఇక నే వెళ్తా'' అంటూనే బయటకు పరుగు తీయబోయింది. అప్పటివరకూ సన్నగా పడుతున్న వర్షం ఒక్కసారి విజృంభించింది.

బయటకు వెళ్లబోయిన రూపాలి ఠక్కున గుమ్మం దగ్గరే ఆగిపోయి ''అయ్యో! వర్షం పెద్దదయిపోయిందే'' అంది కంగారంతా కళ్లల్లో కన్పించేలా.

**రూపాలి మరీ అందగత్తేం కాదుగానీ చిన్న చిన్న కళ్లు, నవ్వితే పలువరుసంతా క్లియర్‌గా కనబడ్డంతో విశాలమైన నోరు, కళ్లకు భిన్నంగా పెద్ద ముక్కు, రాగిరంగులోకి పాలిపోయివున్న జుత్తు, ఏ అలంకారాలూ లేకుండా వున్న నుదురు, మెడ అందాలను యవ్వన సిరులను అతి కష్టంమీద దాచ ప్రయత్నిస్తూ చిరుగులు పడి స్తనద్వయం కింద నాటు ముడేసి వున్న ఛోళీ, మోకాళ్లకు పైబడి ట్రాన్స్‌పరెంట్‌గా వున్న పల్చటి పాత సిల్కు స్కర్టు.**

''కాసేపు ఇక్కడ వుండి వర్షం తగ్గాక వెళ్దువులే. ఇలా వచ్చి కూర్చో'' అన్నాడు అతడు.

''ఏమిటి? ఇదేమన్నా మీ ఊరనుకున్నావా? చిరపుంజిలో వర్షం మొదలయిందంటే మూడురోజుల్లోపు తగ్గే ప్రసక్తే వుండదు'' అంది ఓ మూల నిరాసక్తంగా కూలబడుతూ.

అతడు ఆమె మాటలకు ఆశ్చర్యపోయాడు. అమాయకురాలిగా కన్పిస్తున్న ఈ అమ్మాయి తనను 'మీ ఊరు' అని ఎద్దేవా చేయడమా? అనుకున్నాడు.

వర్షంతోపాటు గాలులూ బలంగా వీస్తున్నాయి. చలి విపరీతంగా వుంది.

అంతకుముందు చాలాకాలంగా గెస్ట్‌హౌస్‌లో ఎవ్వరూ లేరేమో ఫైర్‌హౌస్‌లో వంట చెరకులేదు. చలిరాత్రి. వయసులో వున్న యువతి యువకుడు.

కాంక్ష ఒక్కసారి మనసులో ఒకరిపట్ల మొదలైందంటే అది నిలువునా తనువును దహించివేస్తుంది.

రూపాలి రాంప్రసాద్ ఇద్దరూ దాదాపు ఒకటే పరిస్థితిని ఎదుర్కొంటున్నారు.

వర్షంలో తడిసిన ఆమె ఆడతనం.

చలిలో ఎదురుగా ఓ యవ్వనవతిని చూస్తూ ఊర్కోలేని అతడి నిబ్బరం రెండూ పోటీపడుతున్నాయి.

చివరకు ఆమే నెగ్గింది. వారి సంగమానికి వేదిక సిద్ధం చేయడానికి కాబోలు సరిగ్గా అదే సమయంలో కరెంట్ పోయింది.

''రూపాలి! నాకు ఈ గెస్ట్‌హౌస్ కొత్తకదా. ఏయే వస్తువులు ఎక్కడెక్కడ వున్నాయో సరిగ్గా తెలీదు. కాస్త క్యాండిల్ ఎక్కడుందో వెదికిపెడ్దూ'' అన్నాడు బతిమాలుతున్నట్లుగా. అందులో మరో అర్థం ఏమైనా దాగి వుందేమో? రూపాలి కిసుక్కున నవ్వింది. దాన్ని అతడు మరోలా అర్థం చేసుకున్నాడు.

ఆమె క్యాండిల్ తీసుకొచ్చి వెలిగించింది.

చలి...నెచ్చెలి, చీకటి, కోర్కె.

ఎవరు ఎవరిని ఓడించేస్తారో, ఎవరు ఎవర్ని గెలిచి కైవసం చేసుకుంటారో!

క్యాండిల్ వెలుతుర్లో ఆమె పెదాలు ముత్యాల్లా మెరవసాగాయి. ఓ ఒంటరి మగాడ్ని రెచ్చగొట్టడానికి ఆ చిన్నపాటి సంఘటన చాలు.

రాంప్రసాద్ కంబళిని సర్దుకుంటూ ఆమె దగ్గరకెళ్లి కంబళితోసహా ఆమెని కౌగిలిలో గట్టిగా బంధించాడు.

ఆ హఠాత్పరిణామానికి ఆమె ముందు నివ్వెరపోయింది. అప్పుడే ఏదో గుర్తుకు రావడంతో అడ్డు చెప్పలేదు. అందుకు ఆమె చేతులుగానీ, పెదాలుగానీ ప్రతిఘటించలేదు. మగాడికంతకుమించి ఓ అమ్మాయి నుండి సహకారం ఏం కావాలి?

అతడు గట్టిగా ఆమె పెదాలపై తన పెదాలను అద్దాడు. ఆ ముద్దుకు అంత చీకట్లోనూ ఆమె కళ్లల్లో మెరుపులు స్పష్టంగా కనిపించాయి. ఎక్కడెక్కడో తగులుతున్న ఆమె నున్నిత ఆడతనం... తడిసిన ఆమె ఒంటి నుండి వస్తున్న అదోకరమైన సువాసన, మెత్తగా ఎదలో గుచ్చుకుంటున్న పూబంతుల వాడి.

అతను భరించలేకపోయాడు.

ఆమెనలాగే పొదవి పట్టుకుని మంచంవరకూ తీసుకెళ్లాడు. ఎక్కడో దూరంగా పిడుగు పడింది.

ఆమె గట్టిగా అతడ్ని చుట్టుకుంది. కానీ రాంప్రసాద్‌కు తెల్సు ఆమె పిడుగుకు భయపడి తనని అల్లుకోలేదని. అతడి వీపుపై గట్టిగా బిగించిన ఆమె చేతులు... ఆమె మెడ ఒంపులో అతడి ముఖం... వారి కలయిక కంబళికి కన్ను కుట్టిందేమో ఓ ప్రక్కగా జరిగిపోయింది.

దానితోపాటు వారి వలువలు కూడా జత చేరాయి. బట్టలకు, కంబళికి ఆగని చలి వారి శరీరాల కలయికతో ఆగింది.

అతడి మొదటి అనుభవం అది.

ఆమెకూ మొదటి అనుభవమేకానీ...

శ్రీమతి అన్నపూర్ణ (చిత్తూరు)



టి. కనకదుర్గ (తెనాలి)





ముగ్గు- ఆర్.తారాబాలకృష్ణ (హైదరాబాద్)



ఏ.జయప్రద (తెనాలి)

అతడిది అనుభవం కోసం.

ఆమెది అవసరార్థం.

వేడి వేడి నిట్టూర్పులు... తనువుల నుండి వచ్చిన సెగలు.

శరీరాల రాపిడికి వేడెక్కిన ఆ గదిలో చలి మటుమాయం అయ్యింది.

★ ★ ★

వర్షం ఆగింది.

కరెంట్ వచ్చింది.

ఇప్పుడు వారిరువురికీ చలిగాలేదు.

ఒకరిపట్ల ఒకరికి ఇందాక వున్న మోహమూలేదు తాపం తీరాక ఉండే తీయటి అనుభూతి తప్ప. రాంప్రసాద్ మంచంమీద నుండి లేచి నగ్నంగా వున్న ఒంటిమీద నుండి కంబళి తొలగిస్తూ బట్టలు తొడుక్కున్నాడు. అతడి హృదయమంతా ఏదో ఆనందతాండవం.

బహుశా రూపాలి అందించిన అనుభవం తాలూకు మాధుర్యమేమో?

కిటికీ పక్కగా వెళ్లి తలుపుతీసి సిగరెట్టు వెలిగిస్తూ ఆమెతో అన్నాడు ''థాంక్యూ! నా జీవితంలో మరపురాని రేయిగా ఈ రేయిని జీవితాంతం గుర్తుంచుకునే తియ్యని అనుభూతులను అందించిన నీ రుణం ఏ విధంగా తీర్చుకోను'' సిగరెట్టు పొగ వదులుతూ ''చెప్పు... నేను నీకు చెయ్యగల సాయం ఏమైనా వుంటే నిర్మొహమాటంగా చెప్పు. కృతజ్ఞతగా నేన్నీకు చేసి పెడతాను'' అన్నాడు ఆ రాత్రంతా మబ్బుల చాటున దాక్కున్న ఆకాశం తెరలు విడి స్వచ్ఛంగా అయ్యి సూర్యుడి రాకకు రంగం సిద్ధం చేస్తున్న దృశ్యాన్ని చూస్తూ.

ఆ మాటలు విన్న రూపాలి ఒక్కసారి ఆవులించి అట్నుంచి ఇటు కంబళిలోనే ఒత్తిగిల్లుతూ అంది

''కృతజ్ఞతలు మీరు నాక్కాదు. నేనే మీకు చెప్పాలి. ఎందుకంటే నా జాతకంలో ఓ దోషముంది. అదేమిటంటే...'' అని వస్తున్న ఆవులింతను ఆపుకుని రెండు క్షణాల తరువాత చెప్పింది.

''నన్ను పెళ్లి చేసుకునే నా భర్త మా తొలి కలయిక తరువాత అంటే నాతో శోభనం జరిగాక నా జాతకరీత్యా చనిపోతాడట. అందుకే నాకింతకాలం పెళ్లి జరగలేదు. నా జాతకంలో ఈ దోషం పోవాలంటే పెళ్లికిముందే నేను శారీరకంగా భర్తతోకాక మరో పరాయి మగాడితో కలిస్తే ఆ దోషం ఆ మగాడితో తీరిపోతుందని మా కుల గురువు చెప్పాడు. అందుకే అంత రాత్రివేళ మా నాన్న నన్ను మీ దగ్గరికి పంపాడు. ఈవిధంగా నాకు దోష నివారణ కల్పించిన మీకే నేను జీవితాంతం రుణపడి వుంటాను'' ఒక్కో అక్షరమే మెల్లగా చెప్పింది. ఆ మాటలు విన్న రాంప్రసాద్ ఒళ్లు భయంతో ఒక్కసారిగా జలదరించింది.

''అంటే ఈ అమ్మాయితో శారీరక అనుభవాన్ని పంచుకున్న తను త్వరలో ఆమె జాతక దోషానికి బలి కాబోతున్నాడా?'' అతడిలాగే ఆలోచిస్తున్నాడు.

రూపాలి బట్టలు తొడుక్కుని వెళ్లిపోయింది.

అతడికి ఒక్కసారిగా ఆమెపట్ల విపరీతమైన కోపం వచ్చింది. కానీ ఆమె నిజాయితీ ముందు అతడి కోపం ఓడిపోయింది.

బయట ఎవరో వచ్చి ''సార్! లారీలో సామానొచ్చింది. ఎక్కడ దింపించమంటారు'' అని అడుగుతున్నారు. రాంప్రసాద్ ఇప్పుడు రూపాలి వల్ల తనకు సంక్రమించిన దోషంవల్ల భయపడ్డంలేదు. రూపాలి అందించిన శారీరక సుఖానికి తృప్తి పడుతున్నాడు.

★



## యస్వీ హీరో

ఈమధ్య 'దర్శక హీరో' అనిపించుకున్న యస్వీ కృష్ణారెడ్డిని ఓ జర్నలిస్ట్ అడగకూడని ప్రశ్న అడిగాడు. ''మీరు హీరోగా మరో చిత్రం ఎప్పుడు ప్రారంభం కాబోతుంది?'' ఆ జర్నలిస్ట్ యస్వీని కేజువల్గా అడిగాడో లేక వెటకారంగా ప్రశ్నించాడో తెలియదుగానీ ఆ ప్రశ్న వినడంతోనే యస్వీ తెల్లముఖం వేసాడట. అంతే తప్ప జవాబు మాత్రం చెప్పలేదు.

ఆయన 'ఉగాది' చిత్రంలో హీరోగా నటిస్తున్నప్పుడు, కొంతమంది నిర్మాతలు తనను వాళ్ళ చిత్రాలలో హీరోగా నటించమని కోరినట్టు అప్పట్లో ఆయన చెప్పుకొచ్చారు. ఇప్పుడు కనీసం ఆ ప్రస్తావనే తీసుకురావడం లేదు. అంటే 'ఉగాది' హిట్ చూసి ఆ నిర్మాతలంతా పారిపోయి ఉంటారా? అంతే అయిఉండొచ్చు. పోనీ ఈసారి సొంత బేనర్లోనే మరో చిత్రం తీద్దామన్నా కృష్ణారెడ్డికి ధైర్యం చాలడం లేదట. కాబట్టి యస్వీని స్క్రీన్ మీద చూసే అదృష్టం (దురదృష్టం కూడా) ఇక తెలుగు ప్రేక్షకులకు లేదనే చెప్పుకోవచ్చు.

-జె.వి.బాబు